



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com





ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 8 | జూన్ | 2024 | పేజీలు : 10


- గత ప్రభుత్వం కమిషన్ల కోసం చూస్తే మా ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తున్నది
- జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదు
- 94 వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నాం
- కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి



# ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన కేసీఆర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 07 మేజర్ న్యూస్ : కేసీఆర్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశాడని, అప్పటి కమిషన్ల కోసం చూస్తే మా ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తుందని, జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉతమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పెద్దపల్లి జిల్లా సుందిళ్ళ వద్ద పార్వతి బ్యారేజ్ ను సందర్శించి అక్కడి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అన్నారంకు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుని అక్కడి నుండి సరస్వతి బ్యారేజ్ వద్దకు మంత్రి మిగతా 2లో..



2 లో

## ఓరుగల్లును మరింత అభివృద్ధి చేస్తాం


బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్

## పార్లమెంటులో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తా

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




8 లో



2 లో

## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 07, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి అమ్మ వారిని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. భద్రకాళి దేవస్థానానికి విచ్చేసిన మంత్రి కొండా సురేఖ కు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ శేషు భారతి , ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు లు మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను , వల్లభ గణపతిని దర్శించిన అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మ వారికి గజమాలలు, పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మ వారికి ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మ వారి శేష వస్త్రములు ప్రసాదములు అందచేశారు. ఈఓ శేషు భారతి అమ్మ వారి చిత్ర పటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామల సునీత, పర్యవేక్షకులు వీరస్వామి, మాజీ ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా!బాంచన్ మా గోడు పట్టించుకోండి

### భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడు

### నాకు న్యాయం చేయండి



వర్ధన్నపేట.జూన్07 (మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో తనకు సంబంధించిన సాగు భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని బాధితుడు పసునూరి లక్ష్మీనారాయణ సూర్య దినపత్రిక విలేఖరితో తన ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి కథనం ప్రకారం తనకు సంబంధించిన సర్వేనెంబర్ 388/ ఎఫ్ లో గల భూమిని సుమారు 24 సంవత్సరాలుగా సాగు చేసకుంటున్నాము. ఇట్టి భూమిని ఇదే గ్రామానికి చెందిన చెలకలపల్లి రాములు అనే రైతు రాజకీయ పలుకుబడి, రెవెన్యూ అధికారుల అండదండలతో తెలంగాణ ప్రభుత్వం కొత్త పాసు పుస్తకాలు అందించే క్రమంలో అక్రమంగా నాకు సంబంధించిన 20 గుంటల భూమిని పట్టా చేసకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగడంలేదు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి చెలకలపల్లి రాములు పై చర్యలు తీసుకొని నా భూమిని నాకు పట్టా చేయగలరని బాధితుడు పసునూరి లక్ష్మీనారాయణ తెలిపారు

# ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

చేరుకొని గ్రౌటింగ్ పనులు, సీసీ బ్లాక్స్ అమరుస్తున్న విధానాన్ని పరిశీలించి ఇరిగేషన్ ఈఈని పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేడిగడ్డకు చేరుకొని ఎల్ అండ్ ఎన్టీ విశ్రాంతి భవనంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో జరుగుతున్న పనులను బ్యారేజి దిగువకు చేరుకొని మొదటగా 17, 20 నంబర్ పిల్లర్లు వద్ద గల గేట్లను పరిశీలించి అక్కడి నుండి 20వ నెంబరు పిల్లరు వద్ద పగుళ్లు ఏర్పడ్డ ప్రాంతాన్ని పరిశీలించి పగుళ్ల ఏవిధంగా పూడ్చుతున్నారని, జరుగుతున్న పనుల వివరాలను ఎల్ అండ్ టి ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డి ఎస్ ఎ) కమిటీ సిఫార్సుల మేరకు వర్షాకాలంలో నీటిని ఎగువకు ఎత్తిపోసేందుకు కుంగిన బ్యారేజీలలో జరుగుతున్న మరమ్మత్తుల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పటి వరకు జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించారని, బ్యారేజీల లో జరుగుతున్న మరమ్మత్తుల పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బ్యారేజిల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందని అన్నారం ప్రాజెక్ట్ లో 60 శాతం పనులు, మేడిగడ్డ్ లక్ష్మీ బ్యారేజ్ లో 80 శాతం మరమ్మత్తు పనులు పూర్తి కావచ్చాయని సుందిళ్ళలో మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నత్త నడకపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు రాక ముందే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడానికి గత ప్రభుత్వం 94 వేల కోట్ల ఖర్చు చేస్తే కేవలం లక్ష ఎకరాల ఆయకట్టుకు మాత్రమే తయారైందని, అది కూడా ఇప్పుడు కుంగుబాటుకు గురైందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మూడు బ్యారేజీలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 94 వేల కోట్ల రూపాయలకు వడ్డీ కడుతున్నామని అన్నారు. డిసెంబర్ 7న తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని ప్రాజెక్టుపై అనుభవం ఉన్న డ్యామ్ సేఫ్టీ అధికారులను సంప్రదించి చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి పలు సూచనలు తీసుకున్నామని అన్నారు. అందులో మూడు బ్లాకుల గేట్లు ఎత్తి ఉంచాలని అలా ఉంచితే బ్యారేజీకి నష్టం వాటిల్లదని చెప్పడం జరిగిందని, కొన్ని ఇంటర్ మెజర్స్ సూచించారని, ఎన్ డి ఎస్ ఏ నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ కమిటీ సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజ్ ను నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టి, అన్నారంను ఆఫ్రాన్ కన్స్ట్రక్షన్స్, సుందిళ్ల బ్యారేజీని నవయుగ కంపెనీతో మరమ్మతులు చేపిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జ్యుడీషియల్ విచారణ నడుస్తుందని, ప్రస్తుతం బ్యారేజ్ మరమ్మత్తు పనులను తాము కొనసాగిస్తున్నామన్నారు.





గతంలో విజిలెన్స్ ఎంక్వయిరీ జరిగిందని విజిలెన్స్ ఎంక్వయిరీలో వచ్చిన నివేదిక ప్రకారం మాజీ ఇరిగేషన్ ఇంజినీర్ ఇన్ చీఫ్ ను విధుల నుండి తప్పించామని, జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులకు శిక్ష తప్పదని అన్నారు. 94 వేల కోట్ల అప్పుతో ప్రాజెక్టు కట్టి లక్షా ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని, పాలమూరు రంగారెడ్డికి 23,500 కోట్లు పెట్టి ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని, సీతారామ ప్రాజెక్టుకు 7 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వం కమిషన్ల కోసం ఆశపడ్డారే తప్ప సిరియస్ గా ఏ ఒక్క పని జరగలేదని అన్నారు.గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తుమ్మిడిహట్టి దగ్గర 38 వేల కోట్లతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కరెంట్ బిల్లే 10 వేల కోట్లు వస్తుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన పని లక్షల కోట్లు ఖర్చుపెట్టి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని గత ప్రభుత్వ నాయకులు తెలిపారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలిస్తే అసలు జాతీయ హోదా కోసం వారు దరఖాస్తు చేయలేదని అన్నారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కోరితే 60 శాతం నిధులు కేంద్రం నుండి కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. తుమ్మిడి హట్టి నుండి ఎల్లంపల్లి వరకు గతంలోనే డిజైన్ చేశామని డిపిఆర్ ప్రకారం పనులు పూర్తి చేస్తామని ఆ విషయాన్ని తాము మ్యాని ఫెస్టో లో కూడా ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశారు.ఎల్ అండ్ టి ఇంజనీరింగ్ చీఫ్ మాట్లాడుతూ ఎన్ డి ఎస్ ఏ కమిటీ సూచనల మేరకు జి ఆర్ పి టెస్ట్, ఈ ఆర్ పి టెస్ట్, స్కెండ్ ఫైల్స్ ,ఇంటిగ్రెటిసిటీ, చేయమన్నారని గేట్లు ఎత్తి ఉంచాలని తెలిపారని అన్నారు.మేడిగడ్డలో, అన్నారంలలో పనులు నడుస్తున్నాయ నిసుందిళ్లలో పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వరదలు వస్తే 5 మీటర్ల ఎత్తులో జియోట్యూబ్ లు ఏర్పాటు చేస్తే నీటిని ఎత్తిపో యొచ్చునని, అన్నారంలో 11మీటర్లు నీటిని ఆపితే ఎత్తిపోయొవచ్చునని, సుందిళ్లలో 9 మీటర్లు ఆపితే ఎత్తి పొయొచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పి కిరణ్ ఖరే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రామగుండం, భూపాలపల్లి శాసనసభ్యులు మక్కన్ సింగ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, ఓ అండ్ జనరల్ అనిల్ కుమార్, ఓ అండ్ ఎం పరిపాలన నాగేందర్, క్వాలిటీ కంట్రోల్ సీఈ వెంకటరెడ్డి, ఈ ఈ తిరుపతి రావు, ఎల్ టి, అస్కాన్, నవయుగ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లును మరింత అభివృద్ధి చేస్తాం

**బిజేపికి ఓటు వేసి అండగా నిలిచి**

**ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి**

**శిరస్సు వంచి నమస్కరిస్తున్నా**

**బిజేపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 07, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో బిజేపి ఎంపిల సహకారంతో ఓరుగల్లును మరింత అభివృద్ధి చేస్తామని బిజేపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ బిజేపి కి ఓటు వేసి అండగా నిలిచి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అసత్యపు ఆరోపణలు, తప్పుడు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టి మోసం చేసిందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామి ను అమలు చేసే వరకు రాష్ట్రంలోని అధికార పార్టీపై పోరాడుతామని తెలిపారు. డబ్బు లు మద్యం మాంసం వెదజల్లి కాంగ్రెస్ గెలిచిందని చెప్పారు. రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. సమావేశంలో బిజేపి నేతలు పాల్గొన్నారు.





## ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను సద్వినియోగం చేసుకోవాలి

### చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్

చెన్నారావుపేట జూన్ 7 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపిడిఓ గోవిందరావు, మండలవిద్యాశాఖాధికారిని రత్నమాలతో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. అంతేకాక అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, దుస్తులను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వరయ్య, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రావు, భద్రయ్య, సురేందర్ గౌడ్, కొమురయ్య, యాకయ్య, కట్టస్వామి, అనిల్, కృష్ణమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, ఎంఆర్సి సిబ్బంది, సీఆర్పీ పాల్గొన్నారు.

### బలరాం నాయక్ గెలుపు సందర్భంగా

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



మహబూబాబాద్, రూరల్, జూన్ 7,మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం నమాజ్ తరువాత ఈదుల పూసపల్లి లోని ఇమామ్ శావాలి దర్గా లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గెలుపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ హరుణ్ అధ్యర్యంలో ప్రత్యేక ప్రార్థన లు చేపియటం జరిగింది ఎండీ హరుణ్ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో వెనుకపడినటువంటి మైనార్టీ ల పై ప్రత్యేక దృష్టి పెట్టవలసిందిగా కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ హరుణ్.. దర్గా పిటది పతి షేక్ అన్వర్ పాషా. హైమత్ ఖాన్.అమీర్. సుభాహన్ .ఇమ్రాన్. పాపుల్.మొయిన్.ముబీన్. అక్రమ్.తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ


### అక్కడికక్కడే ఒకరు మృతి.... మరొకరి పరిస్థితి విషమం

### వరంగల్ ఆసుపత్రికి తరలింపు

కేసముద్రం, జూన్ 7 ,మేజర్ న్యూస్ (సూర్య): ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసు కుంది.మృతుడు,తీవ్ర గాయాలైన బాధితుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం...సబ్ స్టేషన్ తండ గ్రామపంచా యతీ మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న,అదే తండాకు చెందిన గుగులోత్ వీరన్న లు శుక్రవారం తమ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై మహబూబా బాద్ వెళుతున్నారు. పెనుగొండ గ్రామ శివారులో మహబూబాబాద్ నుండి కేసముద్రం వైపు అతివేగంతో వస్తున్న ఓ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.ఈ సంఘటనలో గుగులోత్ వీరన్న (47) అక్కడికక్కడే మృతి చెందగా,మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్నకు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలైన వెంకన్నను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ లోని ఓ







ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.మృతుడు వీరన్న కు భార్య బుజ్జి, కుమారుడు,కూతురు ఉన్నారు.వరంగల్ లో కూలీ నాలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వీరన్న గత రెండు రోజుల క్రితం స్వగ్రామమైన సబ్ స్టేషన్ తండాకు వచ్చి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల కుటుంబీకులు, తండావాసులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తుండగా సబ్ స్టేషన్ తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. అదేవిధంగా అందరితో కలిసి మెలిసి ఉంటూ స్నేహపూర్వకంగా మెలిగే గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న సైతం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబీకులు, తండవాసులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

### సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు..

విషయం తెలుసుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ ఎం.వంశీధర్ హుటాహుటిన సంఘటన స్థలాన్ని సందర్శించారు. రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన వీరన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించడంతో పాటు రోడ్డు ప్రమాద విషయమై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య,కేసముద్రం ఎస్ఐ ఎం.వంశీధర్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆదర్శ కాలనివాసుల ఆర్థిక సహాయం


చెన్నారావుపేట జూన్ 7 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ఆదర్శ కాలనివాసులు ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య ఇటీవల వడదెబ్బతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఆదర్శ కాలని వాసులు శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి క్వింటాల్ బియ్యంతో పాటు ఇతర సామాగ్రి సుమారు రూ.10 వేల విలువచేసే వస్తు సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలనివాసులు ఇళ్ల సూరయ్య, గోడిశాల సురేందర్ గౌడ్, కాలె రాములు, కోరె రవి, ముదురు



రమేష్, కంది నారాయణరెడ్డి, ఎర్ర రవీందర్, పులి రమేష్, కుసుమ సారంగం, ఇళ్ల ప్రసాద్, ఆరె శివయ్య, ముత్యం రాజు, నరిగె రవి, నరిగె శివరాజ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ప్రతిపాదించిన రాష్ట్ర చిహ్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలి: బుస్స తిరుపతి

పరకాల రూరల్ జూన్ 7 మేజర్ న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నడికూడ మండల ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు బుస్స తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని మారుస్తూ ఆస్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలని ప్రకటించడాన్ని గమనించాం, దీన్ని మేము స్వాగతిస్తున్నాము అని అన్నారు. వివిధ పార్టీల నుండి సంస్థల నుండి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిసి. అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుండి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నాం. అని తెలియజేశారు. మేము ప్రతిపాదిస్తున్న ఈ చిహ్నంలోని గొప్ప తనం ఏమిటంటే ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన




ఉస్మానియా యూనివర్సిటీని మరియు దాని నుండి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని ఈ చిహ్నం. లో ఉంచాము. ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం మరియు అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గంపై అణగారిన వర్గాల రాజ్యం కోసం హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్క, సారలక్క, ల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ ప్రతిపాదిత చిహ్నంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావననీ, పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది భావితరాల తెలంగాణ ప్రజలకి స్ఫూర్తి అవుతుంది. తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అవుతుంది కాబట్టి ఈ చిహ్నాన్ని తమ ముందు ( తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ముందు ) ధర్మ సమాజ్ పార్టీగా మేము ప్రతిపాదిస్తున్నము.



తప్పకుండా దీనిని ఆమోదించి మీకు మీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమానత్వ భావన ఉందని తెలియజేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, మేకల ప్రవీణ్, దినేష్ , తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 7 (మేజర్ న్యూస్): జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్ రావుతో కలిసి మిషన్ భగీరథ సర్వే మొబైల్ అప్పికేషన్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ముఖ్య ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ సర్వేకు శ్రీకారం చుట్టిందని ములుగు జిల్లా లో ఈ సర్వే ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయవంతం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వేలో సర్వేయర్ కు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని, ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా, ఉంటే ఆ కుటుంబానికి సరిపడ నీరు అందుతుందా లేదా, కనెక్షన్ ఉన్నా కూడా నల్లా పని చేయకపోతే ఎందుకు పని చేయడం లేదు అనే అంశాలను పూర్తి వివరాలు మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వే ముఖ్య



ఉద్దేశం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, నల్లా కనెక్షన్ తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని నల్లా కనెక్షన్ లేని గృహాలకు త్వరలోనే నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుంది తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ సుభాష్ , డిఈ హజార్, ములుగు ఎంపీడీవో రామకృష్ణ , ఎంపీఓ లు, ఏఈలు, ఫిల్ అసిస్టెంట్లు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ కావ్యను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

ఆత్మకూర్ జూన్ 07,( సూర్య న్యూస్): వరంగల్ ఎంపీ కడియం కావ్యను ఆత్మకూరు మండలానికి చెందిన జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండలానికి ఎంపీ కోటా ద్వారా ప్రత్యేక నిధులు విధులు చేయాలని, ఆత్మకూరు మండలం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆత్మకూరు అభివృద్ధికి సహకరించాలని, మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి మీ వంతు సహకారం కావాలని కోరారు.ఎంపీ ని కలిసిన వారిలో ఎంపీటీసీ వరుణ్ గాంధీ, బోమ్మాగానీ భాగ్య రవి, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రామస్వామి తదితరులు ఉన్నారు.

# ఆకతాయిల అడ్డా!వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్

**అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన**

**వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డ్**

**మద్యం తాగుతూ, గంజాయి మత్తులో జోగుతున్న యువత**

**అటు వైపు వెళ్లాలంటేనే జంకుతున్న స్థానికులు**

**పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని డిమాండ్**

వెంకటాపురం నూగూరు జూన్ 7 మేజర్ న్యూస్ సూర్య : వెంకటాపురం మండలంలోని వ్యవసాయం మార్కెట్ సబ్ యార్డ్ పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. రాత్రి అయితే అటుపక్క ప్రజలు వెళ్లాలంటేనే స్థానికుల్లో వణుకుపుడుతోంది. తాగుబోతులు, పోకిరీల బెడదతో బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు అటువైపే పోలేని పరిస్థితి దాపురించింది. పోలీసుల నిఘా లేకే ఈ పరిస్థితి నెలకొంది. తాగుబోతులు, గంజాయి బ్యాచ్లకు కేర్ఫాగా మార్కెట్ యార్డ్ నిలుస్తోంది. రోజూ సాయంత్రం 5దాటిందంటే ఇక్కడ మందుబాబులు గ్రూపులగా కూర్చొని తాగుతుంటారు. ఈ పరిస్థితుల్లో అటుగా రహదారిపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు తాగుబోతులు అడ్డాగా చేసుకొని మందు తాగుతూ, పెద్ద పెద్దగా కేకలు వేస్తూ చుట్టుపక్కల స్థానికులను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అయితే ఇలాంటి ఘటనలపై పోలీస్టేషన్నికి సమాచారం అందించిన చేయలేకపోతున్నారు. ఆ



పక్కనే నివాస ముంటున్న కాలనీల వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి అయిందంటే చాలు మందుబాబుల మోటార్ సైకిల్లు, కార్లలో వచ్చి మార్కెట్ సబ్ యార్డ్ లోపార్టీలు చేసుకోవడం, రచ్చరచ్చ చేయడం కొనసాగుతున్నది. వెంకటాపురం మండలంలోని మార్కెట్ సబ్ యార్డ్ శివారు కాలనీలలో ఉంది ఇది నిత్యకృత్యంగా మారిందని, పోలీసులకు చెప్పినా పెద్దగా ఉపయోగం లేకుండాపోయిందని పలువురు వాపో తున్నారు తాగుబోతుల, ఆకతాయిల భయానికి ఇళ్లల్లోనే తలదాచుకుంటున్నారు తమకు రక్షణ లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఇలాంటి అనుభవాలు చాలాసార్లు ఎదురయ్యాయని పేర్కొంటున్నారు సాయంత్రం వేళల్లో పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.









## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు

కేసముద్రం, జూన్ 7 ,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అనుబంధం, కేసముద్రం మండల గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ మంగీలాల్,గంధసిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ.. గత తొమ్మిది నెలల నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు లేక, పూట గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామపంచాయతీలో కార్మికులుగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ ,ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ నుండి ఈ ప్రభుత్వం వరకు 9 నెలలుగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసినారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని , రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తక్షణమే వేతనాలు చెల్లించని యెడల పూర్తిగా విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమాచార అధికారి,పి.సత్య ప్రకాష్ కు అందజేశారు.ఈ కార్య క్రమంలో దుర్గాల వెంకన్న వల్లందాస్ అనిల్, బిర్రు లక్ష్మణ్, బాల్య నాయక్ , టేకుల శ్రీనివాస్,కొమ్ము భాస్కర్,సుంచు కొమురయ్య,కొంగర సౌందర్య,తెల్ల సుమలత, సుజాత,సంజీవ దొంతరబోయిన సూరయ్య, జాన్సన్,ధరావత్ శీను, సుంచు శ్రావణ్,మారపాక సత్యమ్మ, గుతుప నాగన్న, దబ్బేటి సంతు,మైదం పవన్,లింగాడపు యాకయ్య, దుర్గం వెంకన్న, దైద తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ

# ప్రతి పౌరుని ప్రాథమిక విధి




### బలరాం తండా మాజీ సర్పంచ్ హరినాయక్

మహబూబాబాద్, రూరల్, జూన్ 7,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమనగల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఈరోజు మంగలి తండా,బలరాం తండాలలో ఇంటింటికి తిరిగి పాఠశాలలో పది మంది విద్యార్థులను చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బలరాం తండా మాజీ సర్పంచ్ హరినాయక్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కావలసింది ఆస్తిపాస్తులు కాదని,నాణ్యమైన విద్యని ఇలాంటి విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే దొరుకుతుందని అందుకోసమే ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి పౌరుని ప్రాథమిక విధి అని వారన్నారు. ఈ రోజుల్లో నడుస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలను పరిశీలిస్తే చాలా పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులను చదివిస్తే భవిష్యత్తులో వారికి ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులంతా ఉన్నత పాఠశాల విద్య వరకు తమ పిల్లలను స్థానికంగా ఉన్న పాఠశాలల్లోనే చేర్పించి, వారి భవిష్యత్తుకు నాంది పలకాలని దాన్ని ఎవరు విస్మరించరాదని తెలిపారు. నేడు ఉన్నటువంటి ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య అభివృద్ధి కోసం అనేక రకాల సౌకర్యాలను పాఠశాలల్లో కల్పిస్తున్నాయని ఇవాళ ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్



క్లాసులు, కంప్యూటర్ విద్య విద్యార్థులకు కావలసిన లాబరేటరీ, గ్రంథాలయాలు ఉన్నాయని సంవత్సర మధ్యకాలంలో అనేక సహ పాఠ్య కార్యక్రమాలకు సంబంధించి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాల న్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు వీణ, రజిత, గ్రామస్తులు ఉపాధ్యాయులు దేశభయిన. వెంకన్న, వీ. శశిధర్, బలాస్టి. రమేష్, భూక్య. బాలాజీ, కారిపోతుల. యుగంధర్, ఎం. శ్రీనివాస్, ఏ. రామాచారి, ఎండి. ఉస్మాన్, ఎస్. హైమ, ఎస్కే.షమీం పాఠశాల పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కానుపులను చేయాలి

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి

మహబూబాబాద్, రూరల్, జూన్ 7,మేజర్ న్యూస్ (సూర్య): వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్



బి కళావతి బాయి పేర్కొన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిర్శనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని పేరుకొన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడానికి ముందస్తు ప్రణాలికలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సాధారణ కాన్పులను చేయాలని వైద్యాధికారికి మరియు స్టాప్ నర్సుకు ఆదేశించారు. సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని ఆమె పేరుకొన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని



ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టిబి స్పూటం క్యాంప్ ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి , జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ బిక్షపతి, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల రుణ ప్రణాళికలను తక్షణమే ప్రకటించాలి

### ఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట జూన్ 07 మేజర్ న్యూస్ (సూర్య )': రైతంగా సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళికలను తక్షణమే ప్రకటించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన పట్టణంలోని ఓంకార్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులకు విత్తనాలు విత్తడానికి సిద్ధమైన ఇంతవరకు వ్యవసాయశాఖ గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ సమగ్రమైన అంచనాలతో రైతులకు కావలసిన విత్తనాలు పంపిణీకి రుణాలు ఇవ్వకుండా ఆందోళన కలిగిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు విత్తన కంపెనీ యజమానులు, వ్యాపారులు, వ్యాపారులు, కుమ్మక్కై రైతుల విత్తన అవసరాలు అమాయకత్వాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా రెట్టింపు ధరలతో రైతులకు విత్తనాలను విక్రయిస్తున్న అధికార యంత్రాంగం నామమాత్రపు తనిఖీలతో కాలం వెళ్లబుచ్చుతున్నారే తప్ప రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదని,అలాగే రైతుల భూముల భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ కనీస శ్రద్ధ కనబరచకపోవడం సరైనది కాదు. రైతుల పంటల పెట్టుబడికి ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చి బ్యాంకులో పంట



రుణాలు ఇచ్చే విధంగా ఎస్ఎల్బిసి సమావేశపరిచి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు నడుచుకునేలా, రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని. సమగ్ర భూ సర్వే నిర్వహించి రైతుల ఆధీనంలోని భూములను రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనర్హుల ఆధీనంలో ఆక్రమణకు గురైన వివిధ రకాల ప్రభుత్వ భూములు, శిఖం భూములు గుర్తించి రక్షించాలని ప్రభుత్వాన్ని వివరిస్తుంది.

రైతాంగ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని రైతాంగానికి ఏర్పాటు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్,కొమురయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఏకరూప దుస్తులు ఎంఈఓకు అప్పగింత



చెన్నారావుపేట జూన్ 7 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండలంలో 39 పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన 2వేల 135 దుస్తులను ఎంపిపి బాదావత్ విజేందర్, ఎంపీడీవో గోవిందరాజుల చేతుల మీదుగా ఎంఈఓ రత్నమాలకు మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం ఈశ్వర్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ విజేందర్ మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసే ఏకరూప దుస్తులను సకాలంలో అందించడానికి ఆశాజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో మండలంలోని మహిళల ద్వారా సిబ్బంది వ్యయ ప్రయాసలకు ఓర్చి విజయవంతంగా సకాలంలో పూర్తి చేశారని ఈ సందర్భంగా సమైక్య సిబ్బందిని అభినందిస్తూ మహిళలకు ప్రత్యామ్నాయ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఎంపీడీవో గోవిందరాజు మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్, డిఆర్ డిఓ ఆదేశాలతో ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఇంటి వద్దనే ఆదాయం పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఏపీఎం ఈశ్వర్ మాట్లాడుతూ సంఘ సభ్యులచే స్త్రీ శక్తి కుట్టు కేంద్రాలను ఏర్పర్చి 40 మంది మహిళల ద్వారా నాలుగు క్లస్టర్లలో సీసీలు, వివోఏల సహకారంతో ఏకరూపు దుస్తులను కుట్టించడం, క్లాసులవారిగా పాఠశాల వారిగా సిబ్బంది చాలా శ్రమకు ఓర్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో కుట్టుపై ఆధారపడిన కుటుంబాలకు కొంత ధైర్యం వచ్చిందని, అదనపు ఆదాయ మార్గాల కోసం వివిధ శాఖల కుట్టుపని రాబోయే రోజుల్లో మహిళలు చేపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత, మంజుల, కట్టయ్య, శ్రీలత, సిబ్బంది ఉమ, రజిత, సంధ్య, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది స్వప్న ,శిల్ప, సంపత్, బాలాజీ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మెడల్స్ సాధించిన ఏటూరునాగారం క్రీడాకారులని అభినందించిన జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి

ఏటూరునాగారం. జూన్ 7మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి గారు రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన క్రీడాకారులని అభినందించారు.తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 ,7 తేదీలలో హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు.సంజన గోల్ మెడల్, సిల్వర్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరి ప్రియ బ్రాంచ్ మెడల్, అప్రోచ్ సిల్వర్ మెడల్, మనీష్ బ్రాంచ్ మెడల్, రాధిక బ్రాంచ్ మెడల్, నిక్షిత బ్రాంచ్ మెడల్ ఈ క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తుల రవి క్రీడాకారులను అభినందించారు.ఇలాగనే క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి తెలంగాణ గవర్నమెంట్ లో క్రీడలకు 2% కల్పించింది ఎంబిబిఎస్, అగ్రికల్చర్ బీటెక్ వివిధ కాలేజీలలో క్రీడల సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి లాగనే క్రీడలు వల్ల ఆరోగ్యంగా ఉంటారు, జిల్లాలో క్రీడలను డెవలప్ చేయడం కోసం మేము కృషి చేస్తాను ఇలాగనే జిల్లా క్రీడాకారులు రాష్ట్ర ,జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు గెలుపొంది జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి గారు, కోచ్ పర్వతాల కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారుములుగు జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి గారు రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన క్రీడాకారులని అభినందించారు.



# మృతుడి కుటుంబానికి పరామర్శ



టేకుమట్ల జూన్ 07 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ రవీందర్ రావు మృతుడి కుమారుడైన మారేపల్లి రాజమల్లును కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ రవీందర్ రావు మృతుడు మారేపల్లి మొండయ్య మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట హౌసింగ్ కార్పొరేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట జూన్ 7 (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కుండె సమ్మక్క(68) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమె మృతదేహంపై కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య, కుండె కుమార స్వామి, జోరు వీరయ్య, బొంత శ్రీను, దొంతి శ్రీను, కోరె కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మిత్ర సెంటర్ ప్రారంభం



గీసుగొండ జూన్7 (సూర్య): మండలములోని మచ్చాపూర్ గ్రామములో కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాంకు మిత్ర సెంటర్ ను మచ్చాపూర్ బ్రాంచ్ మేనేజర్ స్రవంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు మిత్ర సెంటర్ లో ఎంత మొత్తము లోనైన డిపాజిట్ చేయవచ్చుననన్నారు. యాభై వేల లోపు విత్ డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. పాస్ బుక్ ప్రింట్ తీసుకునే సదుపాయం ఉంటుందని, బ్యాంక్ లో ఖాతాదారుల రద్దీని తగ్గించటానికి బ్యాంక్ మిత్ర సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమములో ఛానెల్ మేనేజర్ నర్సింహా,బ్యాంక్ మిత్ర కన్నె వినయ్ కుమార్,గ్రామస్థులు లక్క అశోక్, బోడ రవి, బల్సుకూరి అగయ్య,ఖాతాదారులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలి



### జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగాం జాన్ 7,మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలని,నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జనగాం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఛీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెండిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ రామ రాజు శిక్షకులతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 9 వ తేదీ ఆదివారం నిర్వహించబడుతున్న గ్రూప్ -1 పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఛీఫ్ సూపరిం టెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహణను చేపట్టాలన్నారు.ఒక గదిలో 24 మంది పరీక్ష వ్రాసేందుకు నిబంధన ఉన్నందున కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలించాలన్నారు.ఆడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందం ఒక రోజులో 3 నుండి 5 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేయవచ్చునని,ఆ విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు.ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు ఐడి కార్డులతో విద్యార్థుల హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్ కు తప్ప మరెవ్వరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ 14 పరీక్షా కేంద్రాలలో 3697 అభ్యర్డులు హాజరవుతున్నారని, ఉదయము 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలియజేసారు.హాల్ టికెట్ డౌన్ లోడ్ లో అనుమానాలను నివృత్తి పరిచేందుకు హెల్ప్ లైన్ నెం.9866011608 అందుబాటులో ఉంటుందని ఫోన్ చేసి సంప్రదించవచ్చునన్నారు. హాల్ టికెట్ ను http://www.tgpsc.gov.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని,హాల్ టికెట్ ను ఏ4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు.హాల్ టికెట్లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోను అతికించాలని,అభ్యర్డులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తోపాటు బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని,ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్పోర్ట్ సైజు ఫోటోలను,అండర్టేకింగ్ ఫామ్ tg.psc వెబ్సైట్లో ఉన్న ఫార్మాట్ తో పాటుగా తీసుకురావాలన్నారు.ఫోటోలు,అండర్టేకింగ్ ఫామ్ ను పరీక్ష హాల్లోని ఇన్విజిలేటర్కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్ధి పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం నుండి పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్థి వోఎంఆర్ ఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్కు అందజేయాలన్నారు.బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి వోఎంఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూల తో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్డులు షూస్,సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలన్నారు. పరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ మూసి వేయనున్నట్లు తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థికి చేతులు లేకపోతే సహాయకుల కొరకు ఇంటర్ విద్యను పూర్తి చేసిన వారిని మాత్రమే స్క్రైబ్ గా అనుమతిస్తామన్నారు.

అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి,పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు.పరీక్ష కేంద్రములో త్రాగునీటి సౌకర్యము, వైద్య శిబిరం వంటివి ఏర్పాట్లు చేయించాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రము లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర వస్తువులు అనుమతించబడవన్నారు. పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం,సమయాన్ని తెలిపేందుకు ప్రతి అరగంటకు హెచ్చరిక బెల్ మోగించబడుతుందని అభ్యర్డులు గమనించాలన్నారు.

## పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలి

### పెద్దమ్మతల్లి బోనాల పండుగ కు హాజరైన మంత్రి సీతక్క



కొత్తగూడ, జూన్, 07 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం లోని మోకాళ్ళ పల్లి గ్రామములో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లడు తూ, పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని పంట పొలాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్,మండలం గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటులో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తా

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




హనుమకొండ, జూన్ 7, మేజర్ న్యూస్: పార్లమెంటు లో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తానని వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయాన్ని, రాంనగర్ లోని సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య , స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ, సిపిఎం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర, జిల్లా నాయకులను కలిసి ఎన్నికలలో సహకరించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో తనను భారీ మెజారిటీతో సీపీఐ, సిపిఎం శ్రేణులు గెలిపించారని తెలిపారు. తనను సొంత పార్టీ అభ్యర్థిగా భావించి సీపీఐ, సిపిఎం కార్యకర్తలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు వారందరికీ దన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. పార్లమెంటులో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా జిల్లాలో పేదలు, గుడిసె వాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు అందించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర నాయకులు టి. వెంకట్రాములు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, పి. సుగుణమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాసుదేవ రెడ్డి, ఎం చుక్కయ్య, జీ. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రావుల రమేష్, వంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, జేఏసీ అరుణ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

పర్వతగిరి( జూన్ 7) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని అదేవిధంగా ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు పంపిణీ యూనిఫాం అందజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ పరుశరాములు హరిలాల్ మనోహర్ పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ



## తక్కలపల్లి రవీందర్ రావు

ఖానాపూర్ జూన్ 07,మేజర్ సూర్య న్యూస్ : అశోక్ నగర్ గ్రామంలో కోయ కుల ఆదివాసి ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రవీందర్ రావు మాట్లాడుతూ ఆదివాసిల అందరికీ మరియు అశోక్ నగర్ గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి దయ దక్షిణాలతో ఆశీర్వాదంతో ఈ ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యంగా ఉండాలని సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్





ప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న పటేల్ కొట్టెం నర్సయ్య మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్ గ్రామ శాఖ ఉపధ్యక్షులు ముసుకు మోహన్ రెడ్డి గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్ యూత్ కార్యదర్శి దొడ్ల మురళిఛ్ఛి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు సారయ్య ఛ్ఛి సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాడి వెంకటేష్ గ్రామ కార్యదర్శిఈసం నర్సయ్య బొంపల్లి అనిల్ దొడ్ల కిరణ్ ఏరూప లక్ష్మణ్ ఇరుప వీరస్వామి గట్టి రవి చెరుప శ్రీకాంత్ వజ్జ శ్రావణి ఆదివాసి కుల సంఘం పెద్దలుతదితరులు పాల్గొనడం జరిగింది.



## మృతుని కుటుంబానికి పరామర్శ



కేసముద్రం, జూన్ 7 ,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల గ్రామ నివాసి, కేసముద్రం మండల నమస్తే తెలంగాణ విలేకరి కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి తండ్రి కొండ్రెడ్డి రాంరెడ్డి (75) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎంపీ మాలోత్ కవిత,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్,కల్వల గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, జున్నుతుల దేవేందర్ రెడ్డి, పుల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మోడెం రవీందర్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, గనె యాదగిరి,నాగనబోయిన వెంకటేశ్వర్లు,బనిశెట్టి వెంకటేష్,మాందాటి వెంకట్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా కొండ్రెడ్డి రాంరెడ్డి అంత్యక్రియలలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు నోటుబుక్కులు పంపిణీ

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ జూన్ 7 మేజర్ న్యూస్: పరకాల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అన్ని తరగతుల పుస్తకాలు నోట్ బుక్కులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పరకాల మండలం హైబోత్ పల్లి గ్రామంలో నర్సరీలో పెరిగిన మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించారా లేదా అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మేడిగడ్డ సందర్శనలో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు మే 7 సూర్య న్యూస్: మేడిగడ్డ,సుందిళ్ల,అన్నారం బ్యారేజిల సందర్శనకు విచ్చేస్తున్న బారి నీటిపారుదల అభివృద్ధి శాఖమంత్రి కేప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి కాళేశ్వరం c పాజెక్ట్ సమీక్షా సమావేశంలో తెలంగాణ రాcష్ట అయిల్cగోవర్స్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి తో వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ కలసి సమీక్షించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శాలువాతో సన్మానించి పూల బుకే అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గంcడ సత్యనారాయణ రామగుండం ఎమ్మెల్యే రాజ్ఠాకూర్ మరియు మాజీ కార్పోరేటర్లు,కాంటెస్టెడ్ కార్పోరేటర్లు, డివిజన్ అద్యక్షులు హన్మకొండ, వేలేరు మండలాల అద్యక్షులు కార్యదర్శులు అక్కలc పశాంత్, గంగుల రణధీర్ రెడ్డి,జెట్టి అరవింద్, కురుసపల్లిcపశాంత్ సోషల్ మీడియా ఇంచార్జి సలీమ్ మాలిక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ లోగోను ఆమోదించాలి



కాటారం, జూన్ 07, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ ఆస్థానంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు రూపొందించిన తెలంగాణ చిహ్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చిట్యాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రతిపాదించిన చిహ్నంలో సమాజంలో సమానత్వ భావన, పీడిత వర్గాల యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని, భావితరాల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అవుతుందని, తెలంగాణ వైభవపేతమైన సంస్కృతిక వారత్వానికి ప్రతికవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిర్ర శ్రీకాంత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి...!

### మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బాదావత్ విజేందర్



చెన్నారావుపేట జూన్ 7 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో సంబంధిత శాఖల అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజేందర్ అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య, విద్య, వ్యవసాయ, ఉపాధి హామీ, పశు సంవర్ధక, ఐసిడిఎస్, ఇందిరా క్రాంతి పథం, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, ఆర్టీసీ, సెరికల్చర్ శాఖల వారిగా సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్షలో గ్రామాలలోని ఎంపిటిసి సభ్యులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో కూలీలతో పంట కాలువలను తీయించాలని చెన్నారావుపేట వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవిలు కోరారు. అలాగే చెన్నారావుపేట గ్రామపంచాయతీకి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఉన్నాడని గ్రామంలో సమస్యలు ఉంటే గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డిలు పట్టించుకోవడంలేదని, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వడం లేదని వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా నర్సంపేట నుండి తొర్రూర్ కు అదనపు బస్సు ట్రిప్పులు పెంచాలని లింగగిరి- సూరిపెల్లికి, కోనాపురం- ఉప్పరపల్లికి, లింగాపురం గ్రామాల మీదుగా బస్సులను నడపాలని ఎంపీటీసీలు పరకాల లక్ష్మి, చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, గుండాల మహేందర్, పసునూటి రమేష్ లు కోరారు. అలాగే గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సభలో విన్నవించారు. దీంతో సంబంధిత శాఖల అధికారులు గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు గ్రామాలలో సమర్ధవంతంగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ విజేందర్, ఎంపీడీవో గోవిందరావులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, ఎంపీడీవో గోవిందరావు, తహసిల్దార్ ఫణి కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట ఇన్చార్జి డిఈ, చెన్నారావుపేట ఏఈ మంగీలాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సరోజ, విద్యాశాఖ అధికారి రత్నమాల, ఏపీఓ అరుణ, ఏపిఎం ఈశ్వర్, ఐసిడిఎస్ ఎసిడిపిఓ శ్రీవిద్య, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంజుల, రాధ, వ్యవసాయ శాఖ అధికారి శశికాంత్, పశువైద్యాధికారి మంజిలాల్, ఏఈఓ రఘుపతి, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫ్ఫార్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఎంపిటిసిలు చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, దారావత్ శ్రీనివాస్, పసునూటి రమేష్, గుండాల మహేందర్, కడారి సునీత, పరకాల లక్ష్మి, మొగిలి రమాదేవి, భూక్య రమాబాయి, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్టు రజిత, ఆఫీస్ సబార్డినేట్లు సారంగం, నీల, తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం మాకు.. బహుమతి మీకు

### టేకులగూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



వాజేడు జూన్ 7 మేజర్ న్యూస్ సూర్య:కాలం చెల్లిన సిద్ధాంతాల తో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీ లకు ఎవరు సహకరించకూడదని,వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదనిఅందువల్లనే ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లతే వెంటనే పోలీస్ కి సమాచారం అందించవల్సిందిగాఅదే విదంగా మావోయిస్ట్ పోస్టర్స్ చూపించి అట్టి పోస్టర్స్ ను ఊర్లో అంటించి అందులోని వారెవరైనా కనిపించినట్లతే వెంటనే సమాచారం అందించాలి అట్టి వ్యక్తుల వివరములు గోప్యంగా ఉంచి వారికి తగిన బహుమతి ఇవ్వడం జరుగుతుందని పేరు ఎస్సై రమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### 163 వ జాతీయ రహదారిపై వాహన తనిఖీలు



వాజేడు జూన్ 7 మేజర్ న్యూస్ సూర్య :మండలంలో ని చెరుకూరు గ్రామ శివారులో 163వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనం తనిఖీలు చేపట్టారు అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించి అంతే కాకుండా ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలని వాహన సోదరులకు సూచించారు. ఈ తనిఖీలలో టీఎస్ స్పెషల్ ఫోర్స్ పాల్గొన్నారు.

# పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి



### -విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

### -మండల ప్రత్యేక అధికారి అశోక్

ఖానాపూర్ జూన్ 07,మేజర్ సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని , పనులలో నాణ్యత పాటించాలని కోరారు. సోమవారం లోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండ చూడాలి అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి బడులలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం ఏఏపిసి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే హెచ్ఎం ,వివో అధ్యక్షులను పనులను సోమవారంలోగ పూర్తి చేయాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఏచ్ఎం లు అమ్మ ఆదర్శ కమిటీ విఓల అధ్యక్షులు పాల్గొన్నారు.



